GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
మంగళవారం , జూన్ 01, 2025
పేజీలు 3



## దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టి మీడియా,జూన్ 30,ఖమ్మం:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ,దరఖాస్తుదారునికి తెలపాలనిసూచించారు.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్దం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు. సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం – చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఎస్సై రాణా ప్రతాప్ భార్య ఆత్మహత్య

**-దాడి చేసి చంపారని మృతురాలి పేరెంట్స్ ఆరోపణ**



**టి మీడియా,జూన్ 30,ఖమ్మం బ్యూరో:**
ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన ప్రస్తుత జిఆర్పి ఖమ్మం ఎస్సై రాణా ప్రతాప్ భార్య రాజేశ్వరి ఆత్మ హత్య! వివాదస్పదం అయింది.తమ కూతురిని ఎస్సైతో సహా ఆయన కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి చంపారని మృతురాలి తల్లి తండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు.
ఖమ్మం జిల్లాకి చెందిన రాణా ప్రతాప్డిఉద్యోగంవచ్చినప్పటినుండి దురుసుగా వ్యవహరించి పలు మార్లు శాఖ పరమైన చర్యలు తీసుకొన్నారు. గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ జిల్లాలో సస్పెండ్ అయి ఈమధ్య లూప్ లైన్ లో ఖమ్మం పట్టణ రైల్వే ఎస్.ఐగా బాధ్యత తీసుకున్నాడు. ఆయన ప్రజలతో, బంధువులతో, ఆయన భార్యతో కావాలి అని ఘర్షణకు దిగుతుంటాడని ప్రవర్తన స్థానికులు,మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

**వృత్తి పరంగా కూడా వివాదస్పదుడిగా**
గతంలో ఖమ్మం లో ట్రైని ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఒక వ్యాపారిని ఆయనతో పాటు ఆయన సోదరుడు అయిన మరో పోలీస్ ఎస్. ఐ ఆ వ్యక్తిపై గన్ను పెట్టి బెదిరించి , దాడి చేసినట్లు రాణా ప్రతాప్ పై ఆరోపణలున్నాయి..! మహబూబాబాద్ జిల్లా సీరోల్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తు నడి రోడ్డుపైన ఒక రైతు మీద దాడి చేసాడు. కొంత కాలం తరువాత కురవి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా వచ్చి స్టేషన్ గుండ్రతిమడుగులో ఒక ఇంజనీరింగ్ స్టూడెంట్పైన దాడి చేసాడు. రజాలిపేటలో ఒక దళితుడు హత్యను తారుమారు చేసి సహజ మరణంగా చిత్రికరించే పని చేయగా, సీనియర్ జర్నలిస్ట్ అట్టి హత్య ఉదాంతం బైట పెట్టినందుకు అక్రమ అరెస్టు చేసాడు. ఆ విషయమై ఉన్నతాధికారులకు బాధితుడు డి. వై. గిరి పిర్యాదు చేయగా ఎస్పీ కార్యాలయంకు అటాచ్ చేసి విచారణ చేసారు. తరువాత పెద్ద గూడూర్ మండల కేంద్రంలో ఎస్. ఐ గా పని చేస్తూ ఒక ప్రమాద వాహనాన్ని తారుమారు చేసిన ఆరోపణలపైన ఇన్సూరెన్స్ అధికారులు ఇచ్చిన పిర్యాదు మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ ఆర్ కేకన్ విచారణ జరిపి ఉన్నాతాధికారులకు నివేదిక పంపించిగా రాణా ప్రతాప్ ను ఇటీవల సస్పెండ్ చెసారు.నిత్యం దురుసు ప్రవర్తన వల్ల ప్రజలతో వ్యవహరించినట్లు , తన భార్యతో అలాగే ఉండి ఆ వివహిత మరణానికి కారణం అయినట్లు మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. ఆవేశంకు లోనైనా వారు వారి అందరికి దేహశుద్ధి చేశారు. అనుమానస్పద మరణంగా పోలీస్ కేసు నమోదు చేసి మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తంఖమ్మంప్రభుత్వాసుపత్రికితరలించారు.నిందితులనుమృతురాలి బంధువుల దాడి నుండి రక్షించి పోలీలఅదుపులోఉంచుకున్నారు.

## ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు

**-అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**టి మీడియా,జూన్ 30,భద్రాద్రి కొత్తగూడెం**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు..

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**
పాల్వంచకు చెందిన మేడిద అనిత %ఎ/శీ% అశోక్ గత 25 సంవత్సరాల నుండి పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీలో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, నిరుపేదలైన తమకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వ పథకానికి మేము అర్హులం కాలేదని, తమకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పీడీ హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు.
భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన ఆడాది గోపి తాను బీఎస్సీ డిగ్రీ పూర్తిచేసి ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్నానని,తన కుటుంబం ఏదో ఒక పని చేస్తేనే ఇల్లు గడుస్తున్నదని, కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని కావున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండర్స్ చేశారు.దమ్మపేట మండలం చిల్ల గుంపు గ్రామానికి చెందిన సున్నం నాగమణి %ఎ/శీ% నాగేశ్వరరావు తాము కొన్ని సంవత్సరాలుగా 7 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, పట్టాదారు పాస్ పుస్తకం కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకం రాలేదని కావున తన దరఖాస్తును పరిశీలించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ కి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 9వ వార్డు నందు మసీదు నిర్మించబడి తొమ్మిది సంవత్సరాలు జరిగినదని, మసీదుకు వెళ్ళదారిలో ఐదు కరెంటు స్తంభాలు ఉండగా వాటికి వీధి దీపాలు లేకపోవడం వల్ల ఆ పరిధిలో గల మసీదు గుడి మరియు చర్చికి వచ్చు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు అమర్చి విద్యుత్ సౌకర్యం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు.చర్ల మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన చింతల భాస్కరరావు %వా/శీ% మాలచ్చ తాము ముగ్గురం అన్నదమ్ములమని తమకు పాత చర్ల మండలం దోసిన పల్లి గ్రామంలో సర్వే నంబర్ 139 3/1 లో మా నాన్నగారి పేరు మీద ఆరు ఎకరాలు ఉన్నదని దానిని మా పెద్దన్న ఒక్కడే పాస్ పుస్తకం చేయించుకొని సాగు చేసుకుంటున్నాడని మా తమ్ముడు కు మరియు నాకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేదని మొత్తం తనే సాగు చేసుకుంటున్నాడని, ఇకనైనా మా ముగ్గురు అన్నదమ్ములకు ఆ భూమిని సమానంగా పంచి పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం వెంగళరావు కాలనీకి చెందిన అజ్మీర కీర్తన నేను కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎగ్జామ్ రాసానని అందులో నాకు మూడో విడతలో కూడా ప్రవేశం రాలేదని మా తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తారని మా నాన్నగారు ఆర్థికపరంగా నన్ను చదివించే స్తోమత లేదని నాకు గురుకులాల్లో సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కు ఎండార్స్ చేశారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి



**టి మీడియా,జూన్ 30,వైరా:** ఖమ్మం నుండి భద్రాచలం వెళ్తున్న డీలక్స్ బస్సులో ప్రయాణిస్తున్న సత్యనారాయణ మూర్తి(56) బస్సు వైరా సమీపంలో ఉండగా గుండెపోటుకు గురైనాడు.తోటి ప్రయాణికులు సిపిఆర్ చేసినా దక్కని ప్రాణం. మృతుడు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం సొసైటీ సీఈవో సత్యనారాయణ మూర్తి గా గుర్తింపు.

## పదేళ్ల పాలనలోఒరిగిందేమీ లేదు

### - కాళేశ్వరం, ధరణి వారి అసమర్థ పాలనకు నిదర్శనాలు

### ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**టి మీడియా, జూన్ 30,ములకలపల్లి:**
గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాథపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్ల ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ లో 105 శాతం బొగ్గు ఉత్పత్తి

### -విలేకరుల సమావేశంలో జీఎం రామచందర్




**టి మీడియా, జూన్ 30, పినపాక ప్రతినిధి:**
మణుగూరు సింగరేణి ఏరియాలో జూన్ నెలలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. సోమవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ నెలలో ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల 86 వేల 500 టన్నులు కాగా,10 లక్షల36 వేల 101 టన్నులు సాధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పీకే ఓసి ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి గౌడ్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏ జీ ఎం (ఐ ఈ ) వెంకటరావు, ఏరియా సేఫ్టీ అధికారి వెంకట రామారావు, డీజీఎం (పర్సనల్ )ఎస్ రమేష్, జ్యోతిర్మయి, అనురాధ, సీత రాంబాబు, శ్రీనివాస్, బాబుల్ రాజ్, సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘురామ్ రెడ్డి ,ఎమ్మెల్యే జారే పర్యటన

**టి మీడియా, జూన్ 30, అశ్వారావుపేట:**
ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ కలిసి ములకలపల్లి మండలంలో పలు గ్రామపంచాయతీలలో పర్యటించారు.ఈ సందర్భంగా రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులు సీసీ రోడ్లు,బీటీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలకు ప్రారంభోత్సవాలు మరియు కొన్ని పనులకు శంకుస్థాపలు చేశారు. ములకలపల్లి రైతువేదిక నందు క్రిస్టియన్ మైనారిటీ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను లబ్ధిదారులకు అందించారు. అదే విధంగా కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను బాధితులకు అందించడం జరిగింది.



# యువతి చావుకు కారణం అయిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

**టి మీడియా,జూన్ 30,కొత్తగూడెం లీగల్:**
కొత్తగూడెం అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కర్నాటి కవిత ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... టేకులపల్లి మండలం కోయగూడెం కు చెందిన చెన్ను త్రివేణి తన తల్లిగారిల్లు అయిన రామవరం పండగ దసరా పండుగకు వచ్చి ఉన్నది ఆరోగ్యం బాలేక దీపావళి పండుగ వరకు ఉన్నది దీపావళి పండుగకు ఐదు రోజుల ముందు వారి రామవరం లోని వాళ్ళ తల్లి గారి ఇంటి దగ్గర గజ్జి కోటమ్మ బంధువులు కూసుమంచి మండలం నాయకులగూడెం కూచిందిన నిలబోయిన ఏలియాస్ ఎర్రబోయిన రామకృష్ణ జాల శ్రీశైలం లు ఈ త్రివేణి పరిచయం చేసుకొని, ఎల్లబోయిన రామకృష్ణ తనకు వివాహమై భార్య వెళ్ళిపోయినది. త్రివేణి నీ నాతో రావడానికి ఇబ్బంది ఏమి రాగలవు నాతోటి రావడానికి ఇబ్బంది ఏమిటి నీవు రాకపోతే ఇప్పుడే చనిపోతానని 18 అక్టోబర్ 2014లో మధ్యాహ్నం గరిబి పేటకు చెందిన కన్నెబోయిన వీరయ్యా ఆటోలో రామవరం సెంటర్ కు తీసుకుని వచ్చి తనను బలవంతంగా రైల్వే స్టేషన్ కు తీసుకెళ్లారని తదుపరి నాయకులగూడెం రామకృష్ణ ఇంటికి తీసుకెళ్లారని రామకృష్ణ అన్న ఈ యువతిని ఎందుకు తీసుకువచ్చారనీ గద్దించి వెంటనే పంపించమని చెప్పగా ఖమ్మం బస్టాండ్కు త్రివేణిని తీసుకొని వచ్చి భద్రాచలం బస్సు ఎక్కించారు. బస్ కొంత దూరం వచ్చాక ఈ త్రివేణి బస్ దిగి మళ్ళీ ఖమ్మం బస్టాండ్ కి వెళ్లేసరికి ఈ రామకృష్ణ, శ్రీశైలం ఖమ్మం బస్టాండ్ లో లేరని, తదుపరి మణుగూరు వెళ్లే బస్సు ఎక్కి తన పెద్దమ్మ ఇంటి వద్ద అశ్వాపురంలో బస్సు దిగిందని వాళ్ల పెద్దమ్మ కూడా కూలికి వెళ్ళగా అక్కడ తన తల్లి ఏమంటుందోనని భయపడి భయబ్రాంతులకు గురిఐ ఒంటిపై కిరోసిన్ పోసుకొని తగలబెట్టుకున్నదని తన పెద్దమ్మ వాళ్ళ అమ్మకు ఫోన్ చేసి తెలుపగా వాళ్ళ అమ్మ వచ్చి భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ కు 108 ద్వారా తీసుకొని వెళ్లగా ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్కు తీసుకెళ్లమనగా వాళ్ళు నాగరాజు కొత్తగూడెం నాగరాజు హాస్పిటలు కు తీసుకొని రాగా డాక్టర్ చూసి కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్ళమనగా అక్కడ ట్రీట్మెంట్ జరుగుతూ ఉండగా 31.10.2014 న చనిపోయినది . ముందుగా నే టూ టౌన్ పోలీస్ వారికి గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఫోన్ చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి .రాజు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి త్రివేణి యొక్క స్టేట్మెంట్ రికార్డ్ చేసి 24.10.2024 న కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం ఎల్లబోయిన ఏ ఎర్రబోయిన రామకృష్ణ శ్రీశైలం లపై కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 24 మంది సాక్షులను విచారించారు. వాదోపవాదాల అనంతరము రామకృష్ణ, శ్రీశైలం లకు రెండు సంవత్సరముల జైలు శిక్షణ మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె .రాజారావు నిర్వహించగా కోర్టు లైజెన్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాస్, కోర్ట్ పిసి.డి .మంగీలాలు (కోర్టు డ్యూటీ ఆఫీసర్)లు సహకరించారు..



## జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక.

**టీ మీడియా, జూన్ 30, కొణిజర్ల**
:కొణిజర్ల జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక 20 సంవత్సరాల తర్వాత 2003 -2004 బ్యాచ్ ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కొణిజర్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .దాదాపు 70 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు కొణిజర్ల శ్రీరామ కళ్యాణ మండపం వేదికగా అందరూ కలిసి గత స్మృతులను పంచుకొని వారి యొక్క అప్పటి గురువులను ఆహ్వానించి గురువులను సన్మానించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం వారు ఏ ఏ రంగాల్లో పనిచేస్తున్నారు అనే విషయాన్ని అందరూ సభకు పరిచయం చేసుకొని వారి యొక్క పూర్వ ఉపాధ్యాయులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అప్పటి పూర్వ విద్యార్థులు గుత్తా నరసింహారావు డాక్టర్ నాగ నాయక్ కల్వకట్ల జాన్ దాసరి రాంబాబు సురేష్ పొట్ట బత్తిని ఉపేందర్ డి రామకృష్ణ డి నరేష్ ఎస్.కె సలీం , కే సైదులు ఉదయశ్రీ ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేషన్ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

**టి మీడియా,జూన్ 30,ఖమ్మం:**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆయిల్ మాన్ మహబూబ్ అలీ, పి హెచ్ డబ్ల్యూ అచ్చయ్య, గురుస్వామి, గోపయ్య, సుబ్బారావు, చిన్నవెంకయ్యలు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ఎస్సైలు గోల్కొండ శ్రీనివాసరావు, శంకర్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గురు వెంకటేశ్వర్లు, మల్లెపాకు, బంగారు (కోశాధికారి) కుక్కల చంద్రశేఖర్( గౌరవాధ్యక్షుడు) శ్రీనివాస్, కడియాల వీరబాబు, చిలుకూరి సూర్యం, రవిబాబు, గుంటి ఉపేందర్, మహిళా అధ్యక్షురాలు గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదం పట్ల

### -ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి

**టి మీడియా,జూన్ 30,ఖమ్మం:**
సంగారెడ్డిజిల్లాపాశమైలారంలోని ఒక రసాయన కర్మాగారంలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుండవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలపై విచారణ జరిపించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని,నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఎంపీ వద్దిరాజు సూచించారు.మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతాపం,సానుభూతి తెలిపారు.

## రమణమూర్తి సేవలు మరువలేనివి

### - ప్రిన్సిపాల్ రవికుమార్



**టీ మీడియా,జూన్ 30, ఖమ్మం :**
విధి నిర్వహణలో అంకితభావం, పట్టుదల, నైపుణ్యంతో సేవలందించి అధికారుల మన్ననలు పొందిన పసుమర్తి వెంకటరమణమూర్తి సేవలు మరువలేనివని పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన రమణమూర్తి కి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, తోటి సిబ్బంది సమన్వయంతో అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేసి కళాశాల అభివృద్ధిలో తన వంతు గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. విధుల పట్ల ఆయన చూపిన చొరవ అందరికీ ఆదర్శం అన్నారు. అనంతరం పలువురు రాధ్యాపకులు, సిబ్బంది మాట్లాడుతూ రమణమూర్తి తో తమకున్న అనుబంధాలను వ్యక్తీకరించారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులకు ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రమణమూర్తి దంపతులను శాలువాలు, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. సూపరింటిండెంట్ బానోతు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ గోపి, డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ కోటి, డాక్టర్ వీరాంజనేయులు, లక్ష్మీ హరిత, రమ, డాక్టర్ రవిబాబు, గ్రంధా పాలకుడు వెంకట నరసయ్య, అధ్యాపకేతర సిబ్బంది అమర్నాథ్, వెంకట్, నరేష్, వేణు, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

